చిత్తూరులో సినీనటి అనసూయ సందడి

ప్రజాశక్తి చిత్తూరుఅర్బన్: చిత్తూరు నగరంలోని ఎంజీఆర్ షాపింగ్‌మాల్ 6 వార్షికోత్సవం నూతన హంగులతో సరికొత్త డిజైన్‌లతో శనివారం స్థానిక చర్చిస్ట్రీట్‌లో నిర్వహించిన పున:ప్రారంభంలో సినీనటి అనసూయ భరద్వాజ్ సందడి చేశారు. షాపును ప్రారంభించారు. ఈసందర్భంగా విలేకరుల సమావేశంలో ఎంజీఆర్ షాపింగ్ మాల్‌తో తనకున్న అనుబంధాన్ని పంచుకున్నారు. ఎప్పటికప్పుడు సరికొత్త డిజైన్‌లతో అన్ని వర్గాల వారికి అందుబాటు ధరల్లో ఎంజీఆర్ షాపింగ్‌మాల్ ఆకట్టుకుంటోందన్నారు. చిత్తూరు భాషా, యాస తనకెంతో ఇష్టమన్నారు.

కొనసాగుతున్న అంగన్వాడీల సమ్మె

కార్వేటినగరంలోని శ్రీ వేణుగోపాల స్వామి ఆలయం ఎదుట అంగన్వాడీల నిరసన

ప్రజాశక్తి- చిత్తూరుఅర్బన్ : అంగన్వాడీల సమ్మెను నీరుగార్చేలా ప్రభుత్వం ఎన్ని ఎత్తుగడులు వేసినా అదర.... బెదరక.. అంగన్వాడీలు సమ్మెను కొనసాగిస్తున్నారు. అంగన్వాడీల సమ్మె శనివారానికి ఐదు రోజుకు చేరుకుంది. జిల్లా వ్యాప్తంగా అంగన్వాడీలు ప్రభుత్వ తీరును నిరశిస్తూ సమ్మెను కొనసాగించారు. జిల్లా కేంద్రమైన చిత్తూరులో సిడిపివో కార్యాలయం ఎదుట వందలాది మంది తమ న్యాయమైన సమస్యలపై ప్రభుత్వం పరిష్కరించాలని నినాదాలు చేశారు. సమ్మెను నీరుగార్చేలా కొన్ని ప్రాంతాల్లో అంగన్వాడీలు విధులకు హాజరైతున్నట్లు ఐసిడిఎస్ అధికారులు వందంతులు సృష్టిస్తున్నారు. ఎన్ని వందంతులు సృష్టించినా ప్రధాన డిమాండ్లపై ప్రభుత్వం స్పష్టమైన హామీ ఇచ్చేంత వరకు సమ్మెను కొనసాగిస్తామని అంగన్వాడీలు ప్రభుత్వాన్ని హెచ్చరిస్తున్నారు. ఆదివారం జిల్లావ్యాప్తంగా అన్ని అంగన్వాడీ కేంద్రాల్లో లబ్దిదార్ల సంఘీభావంతో సమ్మెను మరింత ఉధృతం చేయనున్నారు.

మంత్రి మెప్పుకోసం పీడీ ఓవర్ యాక్షన్

కేవలం మంత్రి పెంపు కోసం ఐసిడిఎస్ ప్రాజెక్టు డైరెక్టర్ ఐసిడిఎస్ చిరుద్యోగులకు అనుకూలంగా ఉండకపోగా ఓవర్‌యాక్షన్ చేస్తోంది. ప్రభుత్వం ఒకటి చెబితే పీడీ జిల్లాలో మరోకటి చెబుతోంది. అధికారపార్టీ నేతలను ఉసిగొల్పి సమస్యలను జఠిలం చేస్తూ ప్రభుత్వానికి చెడపేరు తెస్తోంది. పులిచర్ల ప్రాజెక్టు సీడిపివో కావడంతో అక్కడి వర్కర్లను సమ్మెలోకి రాకుండా అడ్డున్నా జిల్లా వ్యాప్తంగా నిరోధించలేకపోయింది. మరోవైపు సమ్మెలో ఉన్న వర్కర్లను బెదిరిస్తోంది. కొన్ని ప్రాంతాల్లో బలవంతంగా అంగన్వాడీ వర్కర్లను విధులకు హాజరుకావాలంటూ బెదిరింపులకు పాల్పడుతోంది. పుంగనూరులో అధికారిపార్టీ నేతలను ఉసిగొప్పి సిడిపివో కార్యాలయం ఎదుట వేసిన షామియాను తొలగిస్తూ అధికారికి తొత్తుగా వ్యవహరిస్తోంది. స్వంత నిర్ణయాలతో ఇబ్బందులకు గురి చేస్తోంది. తన శాఖ పరిధిలో అనేక సమస్యలున్నా వాటిని పరిష్కరించకపోగా సమ్మెను నీరుగార్చేందు ప్రయత్నిస్తోంది. పీడి వ్యవహార్‌శైలిపై ట్రేడ్ యూనియన్ నేతలు, అంగన్వాడీ యూనియన్ నాయకులు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు.

పుంగనూరు: అంగన్వాడీల సమస్యలను పరిష్కారం కోసం 5వ రోజు సమ్మె కొనసాగుతున్నది. రాష్ట్ర ప్రభుత్వం నిన్న జరిగిన చర్చలలో ఎలాంటి పురోగతి కనపడకపోవడంతో సమ్మె కొనసాగుతున్నదని రేపట్లోగా వేతనాలు పెంచి సమ్మెను విరమించే విధంగా చేయాలని శనివారం పుంగనూరు ప్రాజెక్టు కార్యాలయం వద్ద అంగన్వాడీ సమ్మెలో ఏపీ అంగన్వాడి వర్కర్స్ అండ్ హెల్పర్స్ యూనియన్ యూనియన్ (సిఐటియు) గౌరవాధ్యక్షుడు వాడ గంగరాజు డిమాండ్ చేశారు. స్థానిక ఐసిడిఎస్ కార్యాలయం ఎదుట అంగన్వాడీలు ఐదవ రోజు సమ్మెలో కళ్లకు నల్లరిబ్బన్లు కట్టుకుని నిరసన తెలిపారు. అంగన్వాడీలకు సిఐటియు, ఐఎఫ్టియు నాయకులు పాల్గొన్నారు.

నగరి: అంగన్వాడీలకు ఇచ్చిన హామీలను వైసీపీ ప్రభుత్వం నెరవేర్చాలని నగరి నియోజకవర్గ తెలుగుదేశం పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి గాలి భాను ప్రకాష్ డిమాండ్ చేశారు. శనివారం నగరిలో జరుగుతున్న అంగన్వాడీల నిరవధిక సమ్మెలో పాల్గొని వారికి మద్దతు ప్రకటించి, ఇచ్చిన హామీలను నెరవేర్చాలని ఆయన ప్రభుత్వంను డిమాండ్ చేశారు. అలాగే జనసేన నాయకులు మెరుపుల మహేష్, మూస, దేవా, నాగార్జున, గిరి, మోహన్, సర్దార్, కళ్యాణ్, భాస్కర్, అబ్దుల్, పాల్గొన్నారు.

యాదమరి: తమ న్యాయమైన డిమాండ్ల సాధన కోసం రాష్ట్రవ్యాప్తంగా అంగన్వాడీలు చేపట్టిన సమ్మెలో భాగంగా శనివారం ఐదో రోజు మండల కేంద్రమైన తహశీల్దార్ కార్యాలయం ఎదుట జరిగింది. ఈ నిరసన కార్యక్రమానికి యుటిఎఫ్ టీచర్స్ యూనియన్ తమ మద్దతు ప్రకటించారు. అంగన్వాడీ వర్కర్స్ చేపడుతున్న సమ్మెకు మద్దతు తెలిపి తిరుగు ప్రయాణంలో పిడిఎఫ్ ఎమ్మెల్సీ షేక్ సాబ్జి రోడ్డు ప్రమాదంలో మరణించడంతో ఆయనకు అంగన్వాడీ వర్కర్స్, యుటిఎఫ్ యూనియన్ నాయకులు సంతాపం తెలిపారు. యుటిఎఫ్ జిల్లా సహాధ్యక్షురాలు రెహనా బేగం, సిఐటియు జిల్లా ప్రధాన కార్యదర్శి సురేంద్ర, సిఐటియు అధ్యక్షులు చైతన్య, అంగన్వాడీ జిల్లా ఉపాధ్యక్షురాలు షకీలా, యుటిఎఫ్ జిల్లా కారదర్శి సురేష్, యుటిఎఫ్ గౌరవ అధ్యక్షులు శేఖర్, అధ్యక్షులు పార్థసారధి, ప్రధాన కార్యదర్శి సర్దార్ పాల్గొన్నారు.

వెదురుకుప్పం/ కార్వేటినగరం: కార్వేటినగరంలోని శ్రీ వేణుగోపాలస్వామి ఆలయం వద్ద ఐదవ రోజు శనివారం మూడు మండలాలకు సంబంధించిన అంగన్వాడీ కార్యకర్తలు హెల్పర్లు, వర్కర్లు వారు వినూత్న రీతిలో నిరసన తెలియజేస్తూ మొక్కులు తీర్చుకున్నారు. అంగన్వాడీ యూనియన్ నాయకులు మమత మాట్లాడుతూ నెలకు రూ.26వేలు కనీస వేతనం ఇచ్చేంతవరకు తమ పోరాటం ఆగదని ప్రభుత్వాన్ని హెచ్చరించారు. తమ న్యాయమైన సమస్యలను పరిష్కరించేంత వరకు సమ్మె ఆగదని స్పష్టం చేశారు. అనంతరం ఆలయం ఎదుట 101 కొబ్బరికాయలు కొట్టి జగన్‌మోహన్ రెడ్డి ప్రభుత్వం తమకు న్యాయం చేసేలా చూడాలంటూ వేడుకున్నారు. నాయకులు ఉమా, విజయ, నాగమ్మ, వల్లి, అంగన్వాడీలు పాల్గొన్నారు.

పుంగనూరులో కళ్ల నల్లరిబ్బన్లు కట్టుకుని నిరసన తెలుపుతున్న దృశ్యం

నగరిలో

చిత్తూరులో..

యాదమరిలో

జగన్ సర్కారుకు నిరసన సెగలు

ప్రజాశక్తి- చిత్తూరుఅర్బన్:

ప్రజా'దృష్టి'

అధికారంలోకి రాక ముందు పాదయాత్ర సందర్భంగా ఇచ్చిన హామీలు అమలు కోసం అంగన్వాడీలు, ఆశా వర్కర్ల ఆందోళనలు చేపట్టారు. అలాగే తుపాను కారణంగా నష్టపోయిన రైతులను ఆదుకోవాలంటూ రైతు సంఘాలు, రైతులు, కార్మిక చట్టం ప్రకారం బకాయి వేతనాలు చెల్లించాలంటూ విజయ డెయిరీ కార్మికుల ఆందోళనలతో జగన్ ప్రభుతానికి నిరసన సెగలు తాకుతున్నాయి.

పాదయాత్ర సందర్భంగా అంగన్వాడీలకు పక్క రాష్ట్రాల కంటే వెయ్యి రూపాయలు అదనంగా జీతం పెంచుతామని, ఆశా వర్కర్లకు జీతాలు పెంచుతామని బహిరంగ సభల్లో ప్రకటించారు. అధికారంలోకి వచ్చి నాలుగన్న సంవత్సరం అవుతున్నా తమ సమస్యలపై ఎలాంటి స్పష్టతా ఇవ్వకపోవడంతో అంగన్వాడీలు విధిలేని పరిస్థితుల్లో 14 రోజులకు ముందే సమ్మెనోటీ ఇచ్చి రాష్ట్ర వ్యాప్తంగా అంగన్వాడీ యూనియన్లు సమ్మెకు పూనుకుంటే సమయం అడిగాం ఇంతలో సమ్మెకు పూనుకున్నారంటూ తప్పుడు ప్రచారం చేస్తోంది. ప్రభుత్వం సమ్మె నోటీసు ఇచ్చినా తుపాను కారణంగా వాయిదా వేసుకున్న విషయం తెలిసిందే. సమ్మెకు ముందు ప్రభుత్వ కార్యదర్శి ఐసిడిఎస్ మంత్రితో చర్చలు జరిపినా పట్టించుకోలేదు. బడ్జెట్ పేరుతో జీతాల పెంపుపై స్పష్టమైన హామీ ఇవ్వాకపోగా అంగన్వాడీ యూనియన్లపై తప్పుడు ప్రచారం చేస్తోంది. చట్టపరమైన అంగన్వాడీ సమ్మెను నీరుగార్చేందుకు శతవిధాలా ప్రయత్నిస్తోంది. ప్రభుత్వ ఆస్తి అంగన్వాడీ సెంటర్లను ప్రభుత్వ అధికారులతో చట్టవిర్ధుంగా తాళాలు పగలగొట్టి చట్టదిక్కరణకు పాల్పడుతోంది. ఇదేమిటని ప్రశ్నిస్తున్న అంగన్వాడీలను బెదిరింపులకు గురిచేస్తోంది. ప్రభుత్వం ఎన్ని ప్రయత్నాలు చేసినా మొక్కవోని సంకల్పంతో రాష్ట్రవ్యాప్తంగా లక్షా 10వేల మంది అంగన్వాడీ కార్యకర్తలు, ఆయమ్మలు సమ్మెను కొనసాగిస్తున్నారు. చిత్తూరు జిల్లాలో వందశాతం అంగన్వాడీలు సమ్మెలో ఉన్నారు. సమ్మె ప్రారంభమైన ఐదు రోజులు గడుస్తున్నా అంగన్వాడీలు ఏమాత్రం తగ్గడం లేదు. మరోవైపు ఆశా వర్కర్ల సమస్యలపై జిల్లా కలెక్టరేట్ ఎదుట వందలాది మంది ఆశాలు 36 గంటలు దీక్షలు నిర్వహించారు. వంటవార్పుతో నిరసన వ్యక్తం చేశారు. తమపాత బకాయిలు చెల్లించాలంటూ సహకార విజయడెయిరీ కార్మికులు కలెక్టరేట్ ఎదుట చేపట్టిన రిలేదీక్షలు 95 రోజులుగా కొనసాగుతోంది. తుపాను కారణంగా నష్టపోయిన రైతులను ఆదుకోవాలంటూ జిల్లాలో పర్యటిస్తున్న కేంద్రబృందాని రైతులు ప్రశ్నిస్తున్నారు. తుపాను ప్రభావంతో నష్టపోయిన పంట పొలాలను, పంటను చూపుతున్నారు. న్యాయమైన సమస్యల సాధన కోసం అంగన్వాడీలు చేపట్టిన సమ్మెకు రాజకీయ పార్టీలు, ట్రేడ్ యూనియన్లు, ఉపాధ్యాయ సంఘాలు, ప్రజాసంఘాల నుండీ పెద్ద ఎత్తున మద్దతు లభిస్తోంది.

సదరం క్యాంపులు సకాలంలో నిర్వహిస్తాం: జడ్పీ చైర్మన్

ప్రజాశక్తి - చిత్తూరు అర్బన్ : ఎన్నికల పాదయాత్ర లో వందలాది మంది విభిన్న ప్రతిభావంతులకు తోడుగా ఉంటామని ఇచ్చిన మాట ను దాదాపుగా నెరవేర్చిన ఘనత ముఖ్యమంత్రి వైయస్‌జగన్ మోహన్ రెడ్డికే దక్కుతుందని జిల్లా పరిషత్ చైర్మన్ గోవిందప్ప శ్రీనివాసులు అన్నారు. శనివారం అంతర్జాతీయ ప్రత్యేక ప్రతిభావంతుల దినోత్సవంని అంబేద్కర్ భవన్ లో నిర్వహించారు. ఈ కార్యక్రమాన్ని ముఖ్య అతిథులు జ్యోతి వెలిగించి ప్రారంభించారు. ఈ కార్యక్రమానికి జెడ్పీ చైర్మన్ తో పాటు చిత్తూరు నగర మేయర్ అముద, డిఆర్ఓ ఎన్. రాజశేఖర్, జడ్పీ సీఈఓ ప్రభాకర్ రెడ్డి, విభిన్న ప్రతిభా వంతులు, వయో వద్ధుల శాఖ సహాయ సంచాలకులు శ్రీనివాస్, , విభిన్న ప్రతిభా వంతులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా జిల్లా పరిషత్ చైర్మన్ మాట్లాడుతూ విభిన్న ప్రతిభావంతులకు సంక్షేమ కార్యక్రమాలు అందిస్తామని సబ్సిడీ తో కూడిన రుణాలు అర్హులకు మంజూరు చేశామని ఇంకా అర్హులు ఉంటే వెంటనే రుణాలు ఇచ్చి వారు వివిధ రంగాలలో ఎదుగుదలకు తోడ్పాటు అందిస్తామన్నారు. ముఖ్యమంత్రి చేపట్టిన ప్రతి సంక్షేమ కార్యక్రమంలో వారికి సమాన ప్రాధాన్యత ఇవ్వడం జరుగుతుందన్నారు. విభిన్న ప్రతిభావంతుల సంక్షేమానికి జిల్లా కేంద్రంలో ఒక భవనం ఏర్పాటు చేయాల్సిన అవసరం ఉందని, ఈ విషయమై కలెక్టర్ తో సమీక్షించి తగిన నిర్ణయం తీసుకుంటామన్నారు. ఈ భవన నిర్మాణానికి జిల్లా పరిషత్ నుండి రూ.50 లక్షలు మంజూరు చేస్తామని తెలిపారు. చిత్తూరు నగర మేయర్ అముద మాట్లాడుతూ రాష్ట్ర ముఖ్యమంత్రి విభిన్న ప్రతిభావంతుల సంక్షేమానికి పలు కార్యక్రమాలు అమలు చేస్తున్నారని, ప్రభుత్వం అందిస్తున్న సహాయం తో మనో ధైర్యం కలిగి అభివద్ధి చెందాలని తెలిపారు. విభిన్న ప్రతిభావంతుల సంక్షేమానికి ముఖ్యమంత్రి మరిన్ని సంక్షేమ పథకాలను భవిష్యత్తులో రూపొందించి అమలు చేస్తారని తెలిపారు. జిల్లా రెవిన్యూ అధికారి ఎన్.రాజశేఖర్ మాట్లాడుతూ ప్రభుత్వం విభిన్న ప్రతిభా వంతుల కోసం అనేక కార్యక్రమాలు చేపట్టడం జరిగిందని, గత ఎన్నికల సమయంలో విభిన్న ప్రతిభావంతులకు ఎటువంటి ఇబ్బందులు రాకూడదని ప్రతి పోలింగ్ కేంద్రం వద్ద ర్యాంపులు ఏర్పాటు చేశామని, జిల్లాలో చేపట్టిన ఈ కార్యక్రమానికి జాతీయ గుర్తింపు కూడా వచ్చిందన్నారు. త్వరలో విభిన్న ప్రతిభావంతులు తమ అభ్యర్థనలను ఇచ్చేందుకు జిల్లా సచివాలయం లో గ్రౌండ్ ఫ్లోర్ లోనే వినతులు స్వీకరించే విధంగా ఏర్పాట్లు చేస్తామన్నారు.విభిన్న ప్రతిభావంతులకు జిల్లాలో ఇప్పటికే ప్రభుత్వ మార్గదర్శకాలను అనుసరించి బ్యాక్ లాగ్ పోస్టులను భర్తీ చేశామని, రానున్న కాలంలో అర్హత కలిగిన వారికి బ్యాక్ ల్యాగ్ పోస్టులలో పారదర్శకంగా ప్రాధాన్యత ఇస్తామని ఆయన తెలిపారు. జిల్లా ప్రత్యేక ప్రతిభావంతుల శాఖ సంక్షేమ అధికారి శ్రీనివాస్ మాట్లాడుతూ ప్రత్యేక ప్రతిభావంతుల సంక్షేమం కోసం అనేక కార్యక్రమాలు చేపట్టామని, జూలై లో దాదాపు రూ.1.5 కోట్ల విలువైన పరికరాలు అందించామని ఇందులో 70 ద్విచక్ర వాహనాలు కూడా ఇచ్చామని తెలిపారు. ప్రత్యేక ప్రతిభావంతుల ఎదుగుదలకు అంగవైకల్యం అడ్డుకాకూడదన్నది ప్రభుత్వ ధ్యేయమన్నారు. ఈ సందర్భంగా వివిధ రంగాలలో ప్రతిభను కనపరిచిన ప్రత్యేక ప్రతిభావంతులకు ప్రశంసా పత్రాలను అందించారు. ఈ కార్యక్రమంలో జిల్లా బీసీ సంక్షేమ అధికారి రబ్బానీ బాష, జిల్లా వ్యాప్తంగా ఉన్న విభిన్న ప్రతిభావంతులు పాల్గొన్నారు.

క్రిమినల్, సివిల్ కేసులపై వర్క్‌షాప్

ప్రజాశక్తి -చిత్తూరుఅర్బన్: ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్ర హైకోర్టు న్యాయమూర్తి , చిత్తూరు జిల్లా పరిపాలనా న్యాయ మూర్తి జస్టిస్ రావు రాఘునందన రావు ఆదేశాల మేరకు శనివారం స్థానిక జిల్లా పరిషత్ సమావేశ మందిరంలో చిత్తూరు జిల్లా లోని జ్యూడిషియల్ ఆఫీసర్స్ కు అడ్మినిస్ట్రేషన్, క్రిమినల్,సివిల్ కేసుల వివిధ రకాల అంశాల కు సంబంధించి ఒక్క రోజు వర్క్ షాప్ నిర్వహించారు. జిల్లా విశ్రాంత జడ్జి లు కె శివ ప్రసాద్, ఎస్ జగన్నాథ, వి విరుపాక్షి దత్ గౌడు లతో కలసి జిల్లా ప్రధాన న్యాయమూర్తి భీమారావ్ జిల్లా స్థాయి జ్యూడిషియల్ ఆఫీసర్స్ కు ఒక్కరోజు నిర్వహించిన వర్క్ షాప్ లో ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ వర్క్ షాప్‌లో అడ్మినిస్ట్రేషన్, క్రిమినల్, సివిల్ కేసుల వివిధ రకాల అంశాలకు సంబంధించి చర్చించగా పలువురు న్యాయమూర్తులు అడిగిన సమస్యల ప్రశ్నలకు విశ్రాంత న్యాయమూర్తులు, జిల్లా ప్రధాన న్యాయమూర్తి వారికి సమాధానాలు వివరించారు. ఈ సమావేశంలో జిల్లా న్యాయ సేవ అధికార సంస్థ కార్యదర్శి, సీనియర్ సివిల్ జడ్జి డాక్టర్ ఐ. కరుణ కుమార్, ఫోక్స్ కోర్టు జిల్లా జడ్జి శాంతి,8 వ అదనపు జిల్లా జడ్జి, ఎస్.శ్రీదేవి, అదనపు సీనియర్ సివిల్ జడ్జి, ఎస్. పిడి వెన్నెల, ప్రిన్సిపల్ జూనియర్ సివిల్ జడ్జి.డి.ఉమా దేవి,1వ అదనపు జూనియర్ సివిల్ జడ్జి మాధవి, 3వ అదనపు1వ తరగతి మేజిస్ట్రేట్, ఎస్. శ్రీనివాస్ మూర్తి, 4వ అదనపు జ్యూడిషియల్ మేజిస్ట్రేట్ షేక్. బాబజాన్ .స్పెషల్ జ్యూడిషియల్ మేజిస్ట్రేట్‌కీర్తన, ఉమ్మడి చిత్తూరు జిల్లాలోని అదనపు సీనియర్, జూనియర్ జడ్జీలు, కోర్టు సిబ్బంది పాల్గొన్నారు.

వర్క్‌షాప్‌నుద్దేశించి మాట్లాడుతున్న జిల్లా జడ్జి భీమారావ్

ఉత్సాహం.. ప్రోత్సాహం.. బాలోత్సవం

29 విభాగాల్లో పోటీలు.. 5వేల మందికి పైగా హాజరు

ప్రజాశక్తి- తిరుపతి సిటి

పిల్లలను ప్రోత్సహించేందుకు, వారిలోని ప్రతిభను వెలికితీసేందుకు తిరుపతి బాలోత్సవం ఆధ్వర్యంలో నిర్వహించిన పిల్లల పండుగకు వేలాది మంది విద్యార్థులు ఉత్సాహం హాజరయ్యారు. తిరుపతి పండిట్ జవహర్ లాల్‌నెహ్రు మున్సిపల్ హైస్కూల్ రోటరీక్లబ్ సౌజన్యంతో తిరుపతి బాలోత్సవం ఆధ్వర్యంలో పిల్లల పండుగ-2 శనివారం ఘనంగా ప్రారంభమైంది. ఈ కార్యక్రమానికి టిటిడి చైర్మన్, తిరుపతి ఎంఎల్‌ఏ భూమన కరుణాకర్‌రెడ్డి, కార్పొరేషన్ మేయర్ డాక్టరు శిరీషా ముఖ్యఅతిథులుగా హాజరయ్యారు. చాచా నెహ్రు సభా వేదికపై ఈసందర్భంగా తిరుపతి బాలోత్సవం గౌరవాధ్యక్షులు టెంకాయల దామోదరం అధ్యక్షతన జరిగిన సభనుద్దేశించి ఎంఎల్ఏ భూమన మాట్లాడుతూ పిల్లలను ప్రోత్సహించేందుకు ఇలాంటి కార్యక్రమాలు నిర్వహించడం అభినందనీయమని అన్నారు. రెండు రోజుల పాటు జరిగే ఈ కార్యక్రమాల్లో పిల్లలు ఆనందంగా పాల్గొని, విజేయులు కావాలని ఆకాంక్షించారు. తిరుపతి కార్పొరేషన్ మేయరు డాక్టరు శిరీషా మాట్లాడుతూ తిరుపతి బాలోత్సవం ఆధ్వర్యంలో గత ఏడాది కూడా పిల్లల పండగ నిర్వహించారని, ఈ ఏడాది దాని కంటే ఎక్కువ స్థాయిలో విద్యార్థుల హాజరయ్యారన్నారు. ప్రస్తుత కాలంలో పిల్లలకు చదువులు, ర్యాంకులే ప్రాధాన్యతగా మారాయన్నారు. చదువులతో పాటు క్రీడలు, ఇతర రంగాల్లో కూడా రాణించాలని విద్యార్థులకు సూచించారు. ఈ పిల్లల పండుగలో విద్యార్థులు తమ సామర్థ్యాన్ని చాటాలని పిలుపునిచ్చారు. రోటరీ క్లబ్ అధ్యక్షులు రాజ్‌కుమార్ మాట్లాడుతూ నిర్వాహకులు ఇలాంటి కార్యక్రమాలు ఎంచుకోవడం అభినందనీయమని అన్నారు. కమిటీ సభ్యులందరూ అన్ని స్కూల్స్‌కు తిరిగి వారిలో ఈ పోటీలపై ఆసక్తిని పెంచారన్నారు. పోటీలు అన్నాక జయోపజయాలు సాధారణమని, వాటిని పక్కనపెట్టి మీలోని నైపుణ్యతకు పదుపుపెట్టాలని విద్యార్థులకు సూచించారు. అనంతరం చాచా నెహ్రు వేదిక వద్ద చిత్రలేఖనం, గోపికృష్ణ వేదికపై శాస్త్రీయ కళా ప్రదర్శనలు, గురుజాడ వేదికపై దేశభక్తి గీతాలాపన, అన్నమయ్య వేదికపై జానపద నృత్యప్రదర్శనలు, బళ్ళారి రాఘవ వేదికై ఏకపాత్రాభినయం వంటి వాటితో పాటు పలు వేదికల నుంచి అనేక పోటీలను నిర్వహించారు. 29 విభాగాల్లో నిర్వహించిన ఈ పోటీలకు 100కు పైగా స్కూల్స్ నుంచి 5వేల మందికిపైగా విద్యార్థులు హాజరయ్యారు. షెడ్యూల్ ప్రకారం న్యాయమూర్తుల ఎదుట పారదర్శకంగా నిర్వహించిన పోటీల్లో విద్యార్థులు ఉల్లాసంగా, ఉత్సాహంగా పాల్గొన్నారు. వేలాదిగా తరలివచ్చిన విద్యార్థులు, వారి తల్లిదండ్రులతో ప్రాంగాణం మొత్తం కిక్కిరిసిపోయింది. బాలోత్సవం అధ్యక్షులు నడ్డా నారాయణ, కార్యదర్శి మల్లారపు నాగార్జున, కార్పొరేటర్ గీత, ఎస్‌పిజెఎన్‌ఎంహెచ్ స్కూల్ హెచ్‌ఎం మునిశేఖర్, ఎంఈవోలు బాస్కర్ నాయక్, బాలాజీ, బండి మధుసూధనరెడ్డి, సుజాత, ముఖేష్, రెడ్డెప్ప విద్యార్థులు, తల్లిదండ్రులు, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

ఎమ్మెల్యే భూమనకు జ్ఞాపికను అందిస్తూ..

ప్రారంభోత్సవంలో జెండాను ఎగురవేస్తున్న ప్రముఖులు

ఒక వేదికపై వేలాదిమంది విద్యార్థులు

తిరుపతి(మంగళం): నేడు పోటీ ప్రపంచంలో విద్యార్థుల మానసిక ఎదుగుదల ప్రశ్నార్థకంగా మారిన నేపథ్యంలో పిల్లల్లో సహజ వికాసం, నూతన ఆలోచనలకు తిరుపతి బాలోత్సవం వేదికగా మారింది. ప్రభుత్వ, ప్రైవేటు పాఠశాలల విద్యార్థులు తమలో ఉన్న ఆలోచనలతో పాటుగా ఇతర విద్యార్థుల ఆలోచనలను పంచుకోవడానికి బాలోత్సవం దోహదపడుతోంది. వేలాది మంది విద్యార్థులు ఒక వేదికపై దాదాపు 29 రకాల పోటీలలో పాల్గొని వారి మానసిక వికాసానికి మరింత మెరుగైన ఆలోచనలు చేయడానికి అవకాశం ఏర్పడింది. బాలోత్సవం గురించి ఉపాధ్యాయులు, విద్యార్థులు, విద్యార్థుల తల్లిదండ్రులు "ప్రజాశక్తి"తో పంచుకున్న అనుభవాలు వారి మాటల్లోనే.....

ప్లాస్టిక్‌ను నియంత్రించాలని కోరుతూ బాలుడి వినూత్న ప్రదర్శన

తల్లిదండ్రుల పర్యవేక్షణ ఉండాలి
- సోమేశ్వర్ బండ్ల, సంకల్ప హాస్పిటల్ డైరెక్టర్

నేడు టెక్నాలజీతో కూడుకున్న విద్యను అభ్యసించడానికి చాలావరకు సెల్ ఫోన్స్ వినియోగిస్తున్నారు. విద్యార్థులకు అవసరమైన మేరకు తప్ప సెల్‌ఫోన్ వినియోగం చేయకుండా తల్లిదండ్రులు పర్యవేక్షణ చేయాలి. బాలోత్సవం కార్యక్రమానికి తమ వంతుగా సంకల్ప హాస్పిటల్ వైద్య సేవలను అందుబాటులో ఉంచాం.

నీతి పద్యాలకు సమయం ఉండేది
- నడ్డి నారాయణ, బాలోత్సవం అధ్యక్షులు

గతంలో విద్యార్థులకు మానవీయ విలువలు పెంపొందడానికి ఉపాధ్యాయులు నీతి పద్యాలు చెప్పడానికి ఒక సమయాన్ని ఏర్పాటు చేసేవారు. కాలానుగుణంగా టెక్నాలజీ పుణ్యమా అని బాలల్లో వికాసం గాడి తప్పుతోంది. వాటి నుంచి పిల్లల్లో మానవీయ విలువలు, నీతి అలవర్చుకునేలా బాలోత్సవం ప్రయత్నం మొదలు పెట్టింది.

కొత్త ఆలోచనలకు వేదిక
- బండి మధుసూదన్ రెడ్డి, యుటిఎఫ్ తిరుపతి జిల్లా కార్యదర్శి.

పిల్లల్లో కొత్త ఆలోచనలకు వేదికగా బాలోత్సవం ఉపకరిస్తుంది. ఒకే వేదికపై ప్రభుత్వ, ప్రైవేటు పాఠశాలల విద్యార్థులు కలుస్తున్నారు. ఇది సమానత్వానికి, విద్యార్థుల మధ్య అంతర భయాన్ని పోగొడుతుంది. ఒకరి ఆలోచనలు మరొకరు నేర్చుకోవడానికి బాలోత్సవం అవకాశం కల్పిస్తోంది.

టెక్నాలజీతో కూడిన బోధన
- వై.హేమాద్రి బాబు, యుటిఎఫ్ తిరుపతి నగర అధ్యక్షులు



రాష్ట్ర ప్రభుత్వం బాల్య దశ నుండి నూతన టెక్నాలజీతో విద్యాబోధన చేయాలని, వాటికి తగిన సదుపాయాలను పాఠశాలలు ఏర్పాటు చేయడం హర్షించదగింది. కరోనా తరువాత విద్యార్థులు టెక్నాలజీలో ఒక అడుగు ముందుగానే ఉన్నారనే చెప్పాలి. వారి ఆలోచనలు వేగంగా మారాయి.

నేడు క్రీడల పట్ల ఆసక్తి చూపట్లేదు
- పి.విజయ కుమారి, స్కూల్ గేమ్స్ తిరుపతి జిల్లా కార్యదర్శి

నేటితరం విద్యార్థులు కాలానుగుణంగా కనుమరుగవుతున్న క్రీడల పట్ల ఆసక్తి చూపట్లేదు, వాటిని పూర్తిగా మరిచిపోతుండగా బాలోత్సవం వాటిని తిరిగి పిల్లల ముందు ప్రదర్శించడం జరుగుతుంది. సాధారణ క్రీడలతో మానసిక ఉల్లాసంతో పాటు, కొన్ని క్రీడలు బాల్య దశ నుండి ఉన్నత లక్ష్యాలకు చేరుకునేలా చేస్తుంది. వాటిని బాలోత్సవం ద్వారా పిల్లలకు పరిచయం చేస్తున్నాం. బాలోత్సవంతో మనోవికాసంతో పాటు క్రీడా వికాసం ఏర్పడుతొంది.

బాలోత్సవం చాలా బాగుంది
- బి.జాహ్నవి, 5వ తరగతి, ఎస్ఆర్ ఇంగ్లీష్ మీడియం స్కూల్



నేను బాలోత్సవంకు రావడం చాలా సంతోషంగా ఉంది. చాలా పాఠశాలల నుండి విద్యార్థులు కలుసుకున్నాం. మా పాఠశాలలో లేని స్పెల్ బి పోటీలలో పాల్గొన్నాను. బాలోత్సవం నిర్వహించిన పోటీల్లో నేను నెమలి బొమ్మను గీసాను.

వినోదంతో పాటు విజ్ఞానం
- కె. స్రవంతి, విద్యార్థిని తల్లి, కొర్లగుంట, తిరుపతి



బాలోత్సవం ద్వారా పిల్లల్లో వినోదంతో పాటు విజ్ఞానం పొందే అవకాశం వచ్చింది. రెండు రోజులపాటు వారి మోత బరువుకు రిలాక్సేషన్ దొరికింది. బాలోత్సవం ద్వారా మనోవికాసంగా పిల్లలు ఎదుగుతారు. ఒక విద్యార్థిని తల్లిగా చెబుతున్న చాలా బాగుంది. ఒకే వేదికపై పలురకాల టాలెంట్లు చూడగలిగే అవకాశం కలిగింది.

తెలుగు భాషను కాపాడడానికి
- నెమిలేటి కిట్టన్న, తెలుగు ఉపాధ్యాయులు, మంగళం ట్రెండ్స్ పాఠశాల

నేడు తెలుగు వింపడకూడదు, కనపడకూడదు అన్నట్లుంది పరిస్థితి. అయినా తెలుగు భాషను బతికించుకోవడానికి, అనేక సంస్థలు పుట్టుకొచ్చాయి. అందులో భాగంగా 'తిరుపతి బాలోత్సవం' సంస్థ ఏర్పడి పిల్లల్లోని సజనత్మాకతను వెలికి తీసి, ఎప్పుడు మార్కులు, ర్యాంకులేనా కూసింతైనా అటవీడుపు అందులోనువారి వారిలోని సజనను వెలికి తీయడానికి ఇది ఒక సదవకాశం. స్మార్ట్ ఫోన్లో పిల్లల భవితవ్యం ప్రశ్నార్థకంగా మారుతున్న వేళ ఈబాలోత్సవం పిల్లల మానసిక వికాసానికి, మూర్తిమత్వం నిర్మాణానికి ఎంతగానో తోడ్పాటునందించింది.

వైజ్ఞానిక ప్రదర్శనను పరిశీలిస్తున్న ఉపాధ్యాయులు

ఘనంగా విద్య వైజ్ఞానిక సదస్సు

ప్రజాశక్తి -విజయపురం: మండలంలో శ్రీహరిపురం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో పాఠశాల స్థాయిలో విద్యా వైజ్ఞానిక ప్రదర్శనను ప్రభుత్వ ఉత్తర్వుల మేరకు శనివారం నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రధాన ఉపాధ్యాయులు సోమశేఖర్ మాట్లాడుతూ విద్యార్థి దశ నుండి విద్యార్థులు సైన్స్ పట్ల ఆసక్తి పెంపొందించుకోవాలని పేర్కొన్నారు. ఈ ప్రదర్శనలో విద్యార్థులు సామాన్య శాస్త్రం, సాంఘిక శాస్త్రం, గణిత శాస్త్రానికి సంబంధించిన ఎగ్జిబిషన్‌ను ప్రదర్శించారు. పాఠశాల స్థాయిలో విజేతలైన విద్యార్థులను మంగళవారం మండల స్థాయిలో నిర్వహించే విద్య వైజ్ఞానిక ప్రదర్శనకు అర్హత సాధించినట్లు పేర్కొన్నారు ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు గోపి, రాధాకుమారి వెంకమరాజు, వెంకటేశు, జ్ఞాన ప్రసాద్, విజయవర్మ , సునీత పాల్గొన్నారు.

సోమలలో

సోమల: సోమల మండలం నంజంపేట జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో శనివారం సైన్స్ ఎగ్జిబిషన్ నిర్వహించారు. ప్రధానోపాధ్యాయులు కుసుమాంబ ఆధ్వర్యంలో పాఠశాల కమిటీ చైర్మన్ ప్రదర్శనను ప్రారంభించారు. ఈ సైన్స్ ఎగ్జిబిషన్‌లో పాఠశాల లోని విద్యార్థులు తెలుగు, సాంఘిక శాస్త్రం, జీవశాస్త్రం, రసాయన శాస్త్రంకు చెందిన పలు నమూనాలను తయారు చేసుకువచ్చి ప్రదర్శనకు ఉంచారు. ప్రదర్శనను తిలకించడానికి గ్రామస్తులు ఇతర పాఠశాల విద్యార్థులు అధిక సంఖ్యలో హాజరయ్యారు. ఈ సందర్భంగా ముఖ్య అతిథిగా విచ్చేసిన సర్పంచ్ వెంకటరెడ్డి మాట్లాడుతూ విద్యార్థులు సైన్స్ పట్ల ప్రత్యేక శ్రద్ధ వహించి నూతన ఆవిష్కరణలను చేసి తమకు తాముగా మరింత ఉన్నత శిఖరాలకు ఎదిగేందుకు దేశ ప్రజలకు ఉపయోగపడే విధంగా సైన్స్ లో ప్రయోగాలను చేయాలని అందుకు తగిన కృషి ఉపాధ్యాయులతో పాటు తల్లిదండ్రులు కూడా చూపాలని కోరారు. అనంతరం విద్యార్థులు తయారు చేసుకోచ్చిన పలు నమూనాలను పరిశీలించి ఉత్తమ నమూనాగా ఎంపికైన వారికి సర్పంచ్, పాఠశాల చైర్మన్ బహుమతులు అందించారు. ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ ముబారక్, పాఠశాల ఉపాధ్యాయ బృందం విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు.

నగరిలో

నగరి: మున్సిపల్ పరిధి ఏకాంబర కుప్పం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల లో శనివారం నిర్వహించిన సైన్స్ ప్రదర్శనలో విద్యార్థుల ప్రదర్శన ఆకట్టుకుంది. ప్రధానో పా ధ్యాయులు నమశివాయ ప్రదర్శనను ప్రారంభించి వీక్షించారు. విద్యార్థులను వారు ప్రదర్శించిన ప్రదర్శనల వివరాలను అడిగి వారి అవగాహన తీరును పరిశీలించారు. సైన్స్, గణిత ఉపాధ్యాయుల ఆధ్వర్యంలో ప్రదర్శన నిర్వహించారు.

మాట్లాడుతున్న ప్రధానోపాధ్యాయులు గోపి స్వామి

విద్యార్థికి శ్రద్ధ, జ్ఞానం గొప్ప భవిష్యత్తుకు పునాది

ప్రజాశక్తి- కార్వేటినగరం: విద్యార్థి దశలో జ్ఞానార్జనపై శ్రద్ధ పెడితే గొప్ప భవిష్యత్తుకు పునాది లాంటిదని ఎస్ఎస్ కొండ ఉన్నత పాఠశాల హెచ్ఎం గోపి స్వామి అన్నారు. శనివారం మండల పరిధిలోని డీఎం పురం ఉన్నత పాఠశాల ఆవరణలో హెచ్ఎం కేశవులు ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ జీవితంలో విద్యార్థి దశ ఎంతో కీలకమని విద్యార్థులను తల్లిదండ్రులు కూడా విద్యాభ్యాసానికి ప్రోత్సాహించాలని సూచించారు. నైతిక విలువలతో కూడిన విద్య ఆవశ్యకతను తల్లిదండ్రులకు వివరించారు. ప్రభుత్వం కల్పిస్తున్న అన్ని పథకాలను సద్వినియోగం చేసుకుని ఉన్నత స్థాయికి ఎదగాలన్నారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు హరిత, సరస్వతి, మాలతి, వెంకటరమణయ్య, ఢిల్లీబాబు, రాములు, రంజిత్ కుమార్. దేశయ్య, ఆష, వ్యాయామ ఉపాధ్యాయులు తిరుమలరాజు పలువురు పాల్గొన్నారు.

భవిష్యత్ గ్యారంటీ' కార్యక్రమం నిర్వహిస్తున్న నిర్వహిస్తున్న జనసేన నాయకులు

జనసేన ఆధ్వర్యంలో 'భవిష్యత్‌కు గ్యారంటీ'

ప్రజాశక్తి- వెదురుకుప్పం, కార్వేటినగరం : మండల పరిధిలోని కొల్లాగుంటలో జనసేన నాయకులు పొన్న యుగంధర్ సతీమణి స్రవంతి రెడ్డి ఆధ్వర్యంలో శనివారం 'భవిష్యత్ గ్యారెంటీ' కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ 'జనసేనకు ఒకసారి అవకాశం ఇవ్వాలి..' అంటూ అక్కడి వారిని కోరారు. వైసిపి ప్రభుత్వం పాలనలో అవినీతి అక్రమ కేసులు తప్ప అభివృద్ధి శూన్యమని ఆరోపించారు. జనసేన, టిడిపితోనే రాష్ట్ర అభివృద్ధి జరుగుతుందని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో జన సైనికులు శోభన్ బాబు, రాఘవ, నరేష్, సెల్వి, సురేష్ పాల్గొన్నారు.

ఉన్నత పాఠశాల తనిఖీ

ప్రజాశక్తి -యాదమరి: కెగొల్లపల్లె హైస్కూల్ ప్లస్‌ను విద్యాశాఖ అధికారి హెచ్.ఎల్ఎన్.ప్రసాద్ సందర్శించి మధ్యాహ్న భోజనం రుచి చూచి సంతృప్తి వ్యక్తం చేశారు. వర్షకాలంలో తీసుకొనవలసి జాగ్రత్తలను విద్యార్థులకు తెలపాలని ఎస్. ఎ1, విషయాల వారి టాఫర్ విద్యార్థుల పేర్లను తెలపాలని ప్రిన్సిపాల్ ఎ.పి.లలిత తెలిపారు. ఇంటర్, పదవ తరగతి విద్యార్థులకు మార్చిలో నిర్వహించే పరీక్షలకు తర్ఫీదు, జాగ్రత్తలు తెలిపారు. కె.గొల్లపల్లె హైస్కూల్ ప్లస్ ఆదర్శవంతమైన పాఠశాల గా నిలవాలని కోరారు. ఈకార్యక్రమంలో హెచ్‌యంలలిత, టీచర్స్ కనకాచారి, మదన్ మోహన్ రెడ్డి, జిభారతి, సుల్తాన్, విజయ కుమార్ నరసింహా రెడ్డి పాల్గొన్నారు.

జాతీయ త్రోబాల్ పోటీలకు కందూరు విద్యార్థుల ఎంపిక

ప్రజాశక్తి -సోమల: సోమల మండలం మేజర్ పంచాయతీ కేంద్రమైన కందూరు గ్రామంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలకు చెందిన ఇద్దరు విద్యార్థులు జాతీయ స్థాయిలో ఢిల్లీలో త్వరలో జరగనున్న త్రోబాల్ పోటీలలో పాల్గొనేందుకు ఎంపికయినట్లు పాఠశాల వ్యాయామ ఉపాధ్యాయులు చిన్నప్ప తెలిపారు. శనివారం ఆయన మాట్లాడుతూ ఈనెల 10వ తేదీ నుండి 12వ తేదీ వరకు నంద్యాల జిల్లా నంద్యాల కేఎన్ఎం మునిసిపల్ హైస్కూలులో 13 జిల్లాలకు చెందిన అండర్ 14 బాలబాలికల త్రోబాల్ పోటీలు నిర్వహించగా అందులో చిత్తూరు జిల్లాకు చెందిన బాలికల జట్టు రెండవ స్థానాన్ని బాలుర జట్టు మూడవ స్థానాన్ని కైవసం చేసుకుందని, జట్టులో అత్యంత ప్రతిభ కనబరిచి పోటీలో పాల్గొన్న కందూరు ఉన్నత పాఠశాలకు చెందిన 9వ తరగతి చదువుతున్న హేమశ్రీ 8వ తరగతి చదువుతున్న సాయి కుమార్ త్వరలో ఢిల్లీలో జరగబోయే జాతీయ స్థాయి త్రో బాల్ పోటీలలో పాల్గొననున్నట్లు ప్రధాన ఉపాధ్యాయులు తెలిపారు. పాఠశాల విద్యార్థులు ఎంపిక కావడం పట్ల ఉపాధ్యాయ బృందం గ్రామస్తులు విద్యార్థులను అభినందనలతో ముంచెత్తారు.

జాతీయ త్రో బాల్ పోటీలకు ఎంపికైన కందూరు విద్యార్థులు

డిజిపి నుంచి డిస్క్ కమెండేషన్ అవార్డు స్వీకరిస్తున్న చిత్తూరు ఎస్‌పి రిషాంత్‌రెడ్డి

ఎస్పీకి డిస్క్ కమెండేషన్ అవార్డు

ప్రజాశక్తి చిత్తూరుఅర్బన్: రాష్ట్రంలో మొదటి సారిగా మహిళలు, పిల్లల భద్రత కోసం "ప్రతి గడపకి మహిళా పోలీస్" యాప్ ఆవిష్కరణ, ఫ్రెండ్లీ పోలీసింగ్, నాటు సారా తయారీ , గ్రామాలను సారా రహిత గ్రామాలుగా తీర్చిదిద్దినందుకు, పలు అంశాలకు గాను మంగళగిరి పోలీస్ హెడ్ క్వార్టర్స్ లో శనివారం జరిగిన అవార్డుల ప్రదానోత్సవం కార్యక్రమంలో డి.జి.పి డిస్క్ కమెండేషన్ అవార్డు ను చిత్తూరు జిల్లా ఎస్పీ రిషాంత్‌రెడ్డి డిజిపి చేతులు మీదుగా అందుకున్నారు. ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర వ్యాప్తంగా 2022 సంవత్సరంలో శాంతి భద్రతల పరిరక్షణ, కన్విక్షన్ బేస్డ్ పోలీసింగ్, 'దిశ', శాంతిభద్రతల విభాగం, ఫ్రెండ్లీ పోలీసు, ముఖ్యమైన కేసులకు సంబంధించి దర్యాప్తు, కోర్టు లో షెడ్యూల్ మేరకు ట్రైల్ విచారణ జరిపించి, స్వయంగా కేసు పురోగతి సమీక్ష, నాటు సారా తయారీ, గ్రామాలను సారా రహిత గ్రామాలుగా తీర్చిదిద్దినందుకు అత్యుత్తమ పనితీరు కనబరచిన చిత్తూరు జిల్లా ఎస్పీ ఈ అవార్డు కు ఎంపిక అయ్యారు. మంగళగిరి పోలీస్ హెడ్ క్వార్టర్స్ లో జరిగిన అవార్డుల ప్రధాన కార్యక్రమంలో డిజీపి ఎస్పీకి అవార్డును అందించారు.

పుంగనూరు కరాటే మాస్టర్‌కు ఎక్సలెన్స్ అవార్డు

ప్రజాశక్తి -పుంగనూరు: పుంగనూరుకు చెందిన కరాటే మాస్టర్ రెడ్డి మహేష్‌కు ఓ ఎక్సలెన్స్ అవార్డు వచ్చినట్లు శనివారం ఒక ప్రకటనలో తెలిపారు. చెన్నైలోని హోటల్ లో జరిగిన వరల్డ్ కరాటే మాస్టర్స్ అసోసియేషన్ ఎక్సలెన్స్ అవార్డ్స్ 2023లో పట్టణానికి చెందిన కరాటే మాస్టర్ రెడ్డి మహేష్ అవార్డు అందుకున్నారని తెలిపారు. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా తెలంగాణ రాష్ట్ర గవర్నర్ తమిళసై సౌందర్య రాజన్ పాల్గొన్నారని తెలిపారు. కరాటే మాస్టర్ల గురించి ఆమె మాట్లాడారు. డబ్ల్యూ కేఎంఏ అధ్యక్షులు బాలమురుగన్ అవార్డ్ ని అందించారు. ఈ అవార్డు రావడం కరాటే మాస్టర్లకి ఎంతో గౌరవం తెచ్చిందని ఇది తనకు రావడం చాలా ఆనందంగా ఉందని అవార్డు గ్రహీత పేర్కొన్నారు.



ఎక్సలెన్స్ అవార్డును స్వీకరిస్తున్న కరాటే మాస్టర్ రెడ్డి మహేష్

గ్రూప్ -2 ప్రిలిమినరీ పరీక్షలకు ఉచిత శిక్షణ

ప్రజాశక్తి -చిత్తూరుఅర్బన్: వెనుకబడిన తరగతుల సంక్షేమ శాఖ ఆంధ్రప్రదేశ్ విజయవాడ వారి సూచనల మేరకు, ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వము పబ్లిక్ సర్వీస్ కమిషన్ నిర్వహించే గ్రూప్ –2 ప్రిలిమినరీ పరీక్షలకు సంబంధించి ఉచిత శిక్షణకు చిత్తూరు జిల్లాకు చెందిన అర్హులైన ఎస్సీ, ఎస్టీ, బి.సి వర్గాలకు చెందిన అభ్యర్థుల నుంచి దరఖాస్తులు ఆహ్వానిస్తున్నారు. గ్రూప్ –2 ప్రిలిమినరీ పరీక్షల కు ఉచిత శిక్షణకు ఈనెల 22తేది లోపల దరఖాస్తు చేసుకోవాలని, 27వ తేదీ నుంచి 50 రోజుల పా టు 60 మంది అభ్యర్థులకు ఉచిత శిక్షణతో పాటు స్టైఫండ్ , స్టడీ మెటీరియల్ అందిస్తామని ఉచిత శిక్షణకు అభ్యర్థుల ఎంపిక, డిగ్రీలో వచ్చిన మార్కుల మెరిట్ ప్రాతిపాదికన జరుగుతుందన్నారు. అర్హులైన అభ్యర్థులు తమ బయోడేటా తో పాటు 10వ తరగతి, ఇంటర్, డిగ్రీ మార్కులు లిస్టు, కుల, ఆదాయ ధ్రువీకరణ పత్రాలు, ఆధారు, బ్యాంకు పాస్ బుక్ జిరాక్స్‌లు, 2 పాస్ పోర్ట్ సైజ్ ఫోటోలు దరఖాస్తుతో జత చేయాలని తెలిపారు. వివరాలకు సంచాలకులు, ఆంధ్ర ప్రదేశ్ స్టడీ సర్కిల్ ఫర్ బ్యాక్‌వర్డు క్లాసెస్ తిరుపతి జిల్లా వారిని 9441456039 సంప్రదించాలని జిల్లా వెనుకబడిన తరగతుల సంక్షేమ, సాధికారత అధికారి రబ్బానీ బాష ఒక ప్రకటనలో తెలిపారు.

తల్లిదండ్రుల సమావేశంలో మాట్లాడుతున్న సర్పంచ్ వెంకటరెడ్డి

ఉత్తమ ఫలితాల సాధనకు తల్లిదండ్రుల కృషి అవసరం: సర్పంచ్

ప్రజాశక్తి-సోమల: పదవ తరగతి చదువుతున్న విద్యార్థులలో ఉత్తమ ఫలితాలు సాధించేందుకు ఉపాధ్యాయులతో పాటు తల్లిదండ్రులు కూడా ప్రత్యేక శ్రద్ధ వహించి వారి చదువు పట్ల ఎలా చదువుతున్నారని పరిశీలన చేసి మంచి ఫలితాలు సాధించేందుకు ప్రత్యేక శ్రద్ధ వహించాలని నంజంపేట సర్పంచ్ వెంకటరెడ్డి కోరారు. శనివారం గ్రామంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో తల్లిదండ్రుల సమావేశాన్ని ప్రధానోపాధ్యాయురాలు కుసుమాంబ ఆధ్వర్యంలో నిర్వహించారు. సమావేశానికి హాజరైన పాఠశాల చైర్మన్ రస్నా మాట్లాడుతూ తల్లిదండ్రులు తమ పిల్లలు ఎంతో ఉన్నత శిఖరాలను అధిరోహించాలని కోరుకుంటారని వారి ఆశను కోరికను నెరవేర్చేందుకు పిల్లలు కూడా చదువు పట్ల శ్రద్ధ వహించి బాగా చదివి పరీక్షలు బాగా రాసి మంచి మార్కులతో పాసు కావాలని కోరారు. అనంతరం తల్లిదండ్రుల వద్ద నుండి పలు సలహాలు సూచనలు తీసుకుని విద్యార్థుల ప్రోగ్రెస్ రిపోర్టును తల్లిదండ్రులకు చూపించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల సిబ్బంది విద్యార్థినీ విద్యార్థుల తల్లిదండ్రులు పాల్గొన్నారు.

సాధికార బస్సు యాత్రకు విశేష స్పందన

ప్రజాశక్తి -గంగవరం, బైరెడ్డిపల్లి, పలమనేరు: పలమనేరు, బైరెడ్డిపల్లి, గంగవరంలలో శనివారం ఏర్పాటు చేసిన సామాజిక సాధికార సభకు విశేష స్పందన లభించింది. ముఖ్యమంత్రి వైయస్ జగనన్న ఎస్సీ, బీసీ, ఎస్టీ, మైనార్టీలకు చేసిన ప్రయోజనాన్ని పలువురు వక్తలు ప్రశంసించడాన్ని ప్రజలు ఆసక్తిగా తిలకించారు. ర్యాలీలో యువత మహిళలు కదం తొక్కారు. ఎన్నడూ లేని రీతిలో ర్యాలీ కొనసాగడంతో పట్టణం లోని రహదారులు జనంతో కిక్కిరిసిపోయాయి. ఎటు చూసినా వైసిపి జెండాలు, ఫ్లెక్సీలతో పట్టణం కనిపించింది. నియోజకవర్గంలోని ప్రతి మండలంలోని ప్రతి పల్లె నుంచి సామాజిక సాధికారత యాత్రకు ప్రజలు తరలివచ్చారు. సభకు ముందు జ్యోతి ప్రజ్వలనచేసి తొలుత ఎమ్మెల్యే వెంకటే గౌడ ప్రసంగంతో సామాజిక సాధికార సభను ప్రారంభించారు. పలువురు ప్రజాప్రతినిధులను, అతిరధ మహారథులను ఎమ్మెల్యే ఆధ్వర్యంలో ఘనంగా సన్మానించారు. దాదాపు 30 వేలకు పైగా జనం తరలివచ్చారు. ఈ కార్యక్రమంలో ప్రసంగించిన వక్తలందరూ 2024 సార్వత్రిక ఎన్నికల్లో పలమనేరు నియోజకవర్గ ఎమ్మెల్యే గా వెంకటేగౌడని రెండో సారి గెలిపించి జగనన్నకి కానుకగా ఇవ్వాలని కోరారు. ఈ కార్యక్రమంలో మంత్రి పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి, డిప్యూటీ సిఎంలు నారాయణ స్వామి, అంజాద్ బాషా, మంత్రి గుమ్మనూరు జయరాం, మాజీ మంత్రి, ఎమ్మెల్యే అనిల్ కుమార్ యాదవ్, టిటిడి బోర్డ్ మెంబర్ అస్వంత్ నాయక్, ఎంపీ రెడ్డప్ప, ఎమ్మెల్సీలు భరత్, రమేష్ యాదవ్, జడ్పి చైర్మన్ శ్రీనివాసులు, డీసీసీబీ రెడ్డెమ్మ, నియోజకవర్గ ప్రజా ప్రతినిధులు, ముఖ్య నాయకులు, ప్రజలు, కార్యకర్తలు పాల్గొన్నారు.

సాధికార బస్సు యాత్రలో పాల్గొన్న వైసిపి నాయకులు

ఈవిఎంలపై అవగాహన కల్పిస్తున్న డిటి ఇబ్రహీం

ఈవిఎంలపై అవగాహన కలిగి ఉండాలి: డిటి

ప్రజాశక్తి -బంగారుపాలెం: ఈవిఎంలపై ప్రతి ఒక్కరికీ అవగాహన కలిగి ఉండాలని డిటి ఇబ్రహీం అన్నారు. శనివారం మండలంలోని బొమ్మయపల్లిలో ఈవీఎం ల పై అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాబోవు ఎన్నికల్లో ఓటర్లు ఈవీఎంలపై అవగాహన కలిగి ఉండాలని వాటిని ఏ విధంగా ఉపయోగించాలనేది డెమో చేసి చూపించారు. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ నీరజాక్షుల గౌడ్ గ్రామస్తులు రాధిక వసంతమ్మ సుబ్బయ్య బేబీ పాల్గొన్నారు.

ఇంటింటికి ప్రచారం నిర్వహిస్తున్న టిడిపి నాయకులు

వైసిపి ప్రజా వ్యతిరేకతను గుర్తించండి: టిడిపి

ప్రజాశక్తి -బంగారుపాళ్యం: ప్రజల్లో వైసిపిపై వున్న ప్రజా వ్యతిరేకతను గుర్తించాలని టిడిపి పూతలపట్టు నియోజకవర్గం ఇన్‌ఛార్జ్ మురళీమోహన్ అన్నారు. శనివారం మండలంలోని కొదలమడుగు పంచాయతీలో భవిష్యత్తుకు బాబు ష్యూరిటీ కార్యక్రమం మండల ప్రధాన కార్యదర్శి జనార్ధన్ గౌడ్ ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వైసీపీ ప్రభుత్వం అనుసరిస్తున్న ప్రజా వ్యతిరేక కార్యకలాపాల వల్లే పేదవాడు అభివృద్ధి చెందడంలేదన్నారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ కోకా ప్రకాష్ నాయుడు, నాయకులు రమేష్ , అనుబు, గురుస్వామి, శివ, పలువురు టిడిపి నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

ఉత్తమ ఫలితాల సాధనే లక్ష్యం: డీఈవో

ప్రజాశక్తి -ఐరాల: ప్రతి విద్యార్థి ఇష్టపడి చదివి ఉత్తమ ఫలితాలు సాధిస్తే తల్లిదండ్రులు, సమాజం గౌరవిస్తుందని జిల్లా విద్యాశాఖ అధికారి విజయేంద్ర రావు అన్నారు. విద్యార్థి తన జీవితంలో లక్ష్యాన్ని ఏర్పరచుకొని, ఉపాధ్యాయులు బోధించేటప్పుడు విద్యార్థులు ఏకాగ్రత తో అభ్యసించి, ఉన్నత స్థాయికి ఎదగాలని ఆకాంక్షించారు. చిత్తూరు జిల్లా విద్యాశాఖ అధికారి విజయేంద్ర రావు శనివారం ఐరాల మండలం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల పొలకల, నాంపల్లి, పుత్ర మద్ది లలో సందర్శించారు. ఈ సందర్భంగా డిఈఓ విజయేంద్ర రావు విద్యార్థి విద్యార్థినుల సబ్జెక్టులపై సామర్థ్యాన్ని పరీక్షించారు. క్లస్టర్ ప్రధానోపాధ్యాయులు తమ పరిధిలోని ఎంపీపీ పాఠశాలను సందర్శించి, తెలుగు, ఇంగ్లీష్, గణితంలో విద్యార్థిని విద్యార్థుల సామర్థ్యాన్ని పరీక్షించాలని అన్నారు. వార్షిక పరీక్షల్లో ఉత్తమ ఫలితాలు సాధించాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఎంఈఓ 1 రుషేంద్ర బాబు, ఎంఈఓ 2 దామోదర్ నాయుడు, ప్రధానోపాధ్యాయులు శాంత కుమారి, భాష్యం హరిబాబు, హేమచంద్ర రెడ్డి పాల్గొన్నారు.

నగరి :ప్రభుత్వ పాఠశాలల్లోనే నాణ్యమైన విద్య అందిస్తున్నారని సర్వశిక్ష అభియాన్ కమ్యూనిటీ మొబలైజింగ్ అధికారి ఉదయలక్ష్మి అన్నారు. శనివారం మండలంలోని వేలావడి మండల పరిషత్ ప్రాథమిక పాఠశాలను ఆమె సందర్శించారు. పేరెంట్స్ కమిటీ సభ్యులతో సమావేశమైన ఆమె ప్రభుత్వ పాఠశాలలో అందించే నాణ్యమైన విద్య, సదుపాయాల గురించి వివరించారు. సమ్మేటివ్ పరీక్షలు (ఎస్ఎ1) ప్రశ్నా పత్రాల గురించి చర్చించారు. విద్యార్థులకు ప్రోగ్రెస్ కార్డులు అందించారు. ఈ కార్యక్రమంలో ప్రధాన ఉపాధ్యాయులు రవీంద్రబాబు, పాఠశాల కమిటీ చైర్మన్ పెరుమాల్, విద్యార్థుల తల్లిదండ్రులు పాల్గొన్నారు.

వందే భారత్ ట్రైన్ ప్రయాణం ఆహ్లాదకరం: మంత్రి

ప్రజాశక్తి - నగరి : కేబినెట్ సమావేశానికి వెళ్లిన రాష్ట్ర పర్యాటక, సాంస్కృతిక, యువజన సర్వీసుల క్రీడాశాఖ మంత్రి ఆర్కేరోజా తిరుగుప్రయాణంలో గుంటూరు నుండి వందేభారత్ ట్రైన్‌లో ప్రయాణించారు. శనివారం ఉదయం ట్రైన్‌లో ప్రయాణించిన మంత్రిని చూసిన తోటి ప్రయాణీకులు ఆమెతో ముచ్చటించడానికి ఉత్సాహం చూపారు. సెల్ఫీలు దిగుతూ సంభ్రమాశ్చర్యాలలో మునిగిపోయారు. మంత్రి అందరితో కలిసి ఒక ప్రయాణికురాలిగా సహజంగా పలకరిస్తూ, పసిబిడ్డలన ముద్దాడ ుతూ, చిన్నారులతో కలిసి ఉల్లాసంగా గడుపుతూ ప్రయాణించడం అందరినీ ఆశ్చర్యానికి గురిచేసింది. వందే భారత్ ట్రైన్ నిర్వహణ బాగుందని, శుభ్రంగా ఉంచుకుంటున్నారని, చక్కటి భోజనం అందిస్తున్నారని, గమ్యాన్ని సేఫ్‌గా త్వరగా చేరుకోవడానికి ఎంతో ఉపయోగకరంగా ఉందని మంత్రి ప్రశంసల వర్షం కురిపించారు.

రోడ్డు ప్రమాదంలో మృతి చెందిన యువకులు

కుప్పంలో ఘోర రోడ్డు ప్రమాదం

ఇద్దరు యువకుల దుర్మరణం

ప్రజాశక్తి - కుప్పం: పట్టణంలోని పలమనేరు– క్రిష్ణగిరి జాతీయ రహదారి తంబిగానిపల్లి మలుపు వద్ద శనివారం చోటు చేసుకున్న రోడ్డు ప్రమాదంలో ఇద్దరు యువకులు అక్కడికక్కడే మృతి చెందారు. ఎదురెదురుగా వస్తున్న రెండు ద్విచక్ర వాహనాలు ఢీకొనడంతో ప్రమాదం సంభవించిందని స్థానికులు వెంటనే పోలీసులకు సమాచారం అందించారు. వెంటనే కుప్పం అర్బన్ పోలీసులు ఘటనా స్థలానికి చేరుకున్నారు. ప్రమాదంలో మృతి చెందిన యువకులలో ఒకరు బంగానత్తం గ్రామానికి చెందిన ప్రవీణ్ , మరొకరు నడుమూరు పంచాయతీకి చెందిన అభిషేక్‌గా గుర్తించినట్లు పోలీసులు తెలిపారు. మృత దేహాలను పోస్టుమార్టం నిమిత్తం స్థానిక ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. పూర్తి వివరాలు పోలీసుల విచారణలో తెలియాల్సి ఉంది. పోలీసులు కేసు దర్యాప్తు చేస్తున్నారు.

అనుమానాస్పద స్థితిలో మహిళ మృతి



ప్రజాశక్తి-కుప్పం: కుప్పం పట్టణం లోని రామచంద్రా రోడ్డు పురపాలక సంఘం కార్యాలయం సమీపంలోని ఇంటిలో మహిళ అనుమానాస్పద స్థితిలో మృతి చెంది ఉండడం స్థానికంగా కలకలం రేపింది. సమాచారం అందుకున్న పోలీసులు ఘటన స్థలానికి చేరుకొని ప్రాథమిక విచారణ చేపట్టి కేసు నమోదు చేశారు. కాగా మృతురాలు పట్టణ పరిధిలోని ఏడవ వార్డు బేవనపల్లి ప్రాంతానికి చెందిన చైతన్యగా గుర్తించినట్టు స్థానికులు తెలిపారు. ఈమె ఆశా వర్కర్ గా పనిచేస్తున్నట్టు తెలిపారు. కాగా ఆమె మరణానికి సంబంధించిన పూర్తి వివరాలు పోలీసుల విచారణలో తెలియాల్సి ఉంది. ఈ విషయమై కేసు నమోదు చేసిన పోలీసులు మృతదేహాన్ని పరీక్ష నిమిత్తం మృతదేహాన్ని స్థానిక ప్రభుత్వాసుపత్రికి తరలించారు.

ఈతకెళ్లి యువకుడు మృతి

ప్రజాశక్తి-గూడూరు టౌన్: స్నేహితులతో కలసి ఈతకు వెళ్లిన యువకుడు నీట ము నిగి మృతి చెందిన సంఘటన శనివారం మ ండలంలో దీవిపాలెం గ్రామపంచాయతీ సమీపంలో చోటుచేసుకుంది. గూడూరు రూ రల్ ఎస్ఐ మనోజ్‌కుమార్ కథనం మేరకు.. ఊనుగుంటపాళెం గ్రామానికి చెందిన గుతి సుధీర్(20) ప్రేమ వివాహం చేసుకొని చిల్ల కూరు గ్రామంలో అద్దెకు ఉంటున్నాడు. పెయింటింగ్ పనులు చేసుకొంటూ జీవనం సాగిస్తున్నాడు. శనివారం స్నేహితులతో కలసి గ్రామ సమీపంలో ఈతకు వెళ్లారు. సుధీర్ ఈత రాకపోవడంతో గట్టుపై నుంచి తన స్నేహితులు చూస్తున్నాడు. ప్రమాదవశాత్తు జారి నీటిలో పడి మునిగిపోయాడు. గుర్తించిన స్నేహితులు వెలికితీసి హుటా హుటిన ప్రభుత్వాసుపత్రికి తరలించారు. అప్పటికే అతను మృతి చెందినట్లు వైద్యులు నిర్ధారించారు. ఘటనపై పోలీసులు కేసు దర్యాప్తు చేస్తున్నారు. మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం గూడూరు ప్రాంతీయ ఆసుపత్రికి తరలించారు. సుధీర్ మృతి పట్ల కుంటుంబీకులు కన్నీటిపర్యంతమైయ్యారు.

వైఎస్ రాజశేఖర్‌రెడ్డి విగ్రహావిష్కరణలో పాల్గొన్న మంత్రులు, వైసిపి నాయకులు

వైఎస్ రాజశేఖర్‌రెడ్డి విగ్రహావిష్కరణ

ప్రజాశక్తి- గంగవరం: గంగవరం మండల వైసిపి కార్యాలయాన్ని, మాజీ ముఖ్యమంత్రి డాక్టర్ వైయస్ రాజశేఖర రెడ్డి విగ్రహాన్ని మంత్రి పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ సిఎం నారాయణ స్వామి, మంత్రి గుమ్మనూరు జయరాం, ఎంపీ రెడ్డప్ప, నియోజకవర్గ ప్రజా ప్రతినిధులు, ముఖ్య నాయకులు, ప్రజలు పాల్గొన్నారు.



విలేకరుల సమావేశంలో మాట్లాడుతున్న ఎస్‌సి సెల్ జిల్లా కార్యదర్శి కుప్పయ్య

దళితుల అభివృద్ధే వైసిపి ధ్యేయం

- ఎస్‌సి సెల్ జిల్లా కార్యదర్శి కుప్పయ్య

ప్రజాశక్తి - ఎస్ఆర్ పురం : దళితుల అభివృద్ధే రాష్ట్ర ప్రభుత్వ ధ్యేయమని, దళితుల అభివృద్ధికి వైసిపి ప్రభుత్వం కట్టుబడి ఉందని ఎస్‌సి సెల్ జిల్లా కార్యదర్శి కుప్పయ్య అన్నారు. శనివారం మండల కేంద్రమైన ఎస్ఆర్ పురం లో విలేకరుల సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ టిడిపి ప్రభుత్వంలో 14 ఏళ్లలో ఏనాడు దళితులను అభివృద్ధి చేయలేదని, వైసిపి ప్రభుత్వం వచ్చిన వెంటనే దళితులు ఎంతో అభివృద్ధి చెందారన్నారు. రాష్ట్ర వ్యాప్తంగా వైసీపీ ప్రభుత్వం చేపడుతున్న సాధికారిక బస్సు యాత్రలో దళిత మంత్రులు, ఎమ్మెల్యేలు, రాష్ట్ర ప్రభుత్వం అమలు చేస్తున్న పథకాలను ప్రజలకు తెలియజేస్తూ గ్రామాలలో వెళితే టిడిపి నాయకులు వింతగా ఆవుపేడతో శుద్ధి చేసి పసుపు నీళ్లతో కడగడం విడ్డూరంగా వుందన్నారు. ఇది టిడిపి నాయకులకి తగదని, ఎస్‌సిలను ఇంత చులకనగా చూడడం, టిడిపికి తగునా? అని ప్రశ్నించారు. ఈ కార్యక్రమంలో ఆ సంఘం మండల కన్వీనర్ మణీ, జనార్ధన్, బాబు, మహేష్, రఘు, గుండుమని, కాళప్ప, తయ్యూరు బాబు, దళిత నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వము
రహదారులు మరియు భవనముల శాఖ
'e' ప్రొక్యూర్మెంట్ షార్ట్ టెండర్ నోటీసు నిట్ నెంబర్.104/ఇఇ(ర.భ.)చిత్తూర్/టి.ఓ/2023-24, తేది: 16-12-2023
చిత్తూరు (ర.భ) డివిజన్ పరిధిలోని ఈ ఒక్క పనికి గాను సుమారు రూ.30 లక్షల/– అంచనాతో 2023 సంవత్సరమునకు గాను, 'e' ప్రొక్యూర్మెంట్ ఫ్లాట్ ఫారం క్రింద ఆన్‌లైన్ టెండర్లు ఆహ్వానించడమైనది. టెండరుదారులు తమ టెండర్లను తేదీలు : 18.12.2023 మధ్యాహ్నం 3.00 గంటల నుండి 26.12.2023 గం॥ 3.30 ని॥ వరకు దాఖలు చేయవచ్చును. తదుపరి వివరములకు, ఈ కార్యాలయము పని వేళలయందు పొందవచ్చును. మార్పులు, చేర్పులు మరియు రద్దు చేయు అధికారము కార్యనిర్వాహక ఇంజినీరు వారికి కలదు.
సం/- కార్యనిర్వాహక ఇంజినీరు,
(ర.భ.) విభాగము, చిత్తూరు.